పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

శ్రీయుత మిషన్ డైరెక్టర్ వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, గుంటూరు.

## సర్క్యులర్

ఆర్.సి.సంఖ్యా 4/కా.ఉ./2015/E తేది : 19.01.2017.

విషయము : ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, గుంటూరు – ప్రభుత్వ, కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బందికి – సెలవులు మంజూరు పై మార్గదర్శక సూచనలు – జరీ చేయుట – గురించి.

సూచిక : 1) ఆంధ్ర ప్రదేశ్ శెలవు నిబందనలు , 1933.
2) Contractual agreement under NULM guidelines.
3) G.O.Rt.No.4459 Finance (SMPC) Dept, dated 27.12.2006.
4) G.O.Ms.No.574, GAD (Ser-C) Department, dated 03.07.1971.

--ooOoo--

ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ప్రధాన కార్యాలయము, జిల్లా స్థాయిలోని DPMUలలో, GVMC మరియు VMC లలో పనిచేయుచున్న ప్రభుత్వ, కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బందికి సెలవులు మంజూరు పై ఈ క్రింది మార్గదర్శక సూచనలు జారీ చేయడమైనది.

1. పై సూచిక (1) లోని ఆంధ్ర ప్రదేశ్ సెలవు నిబంధనలు, 1933 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యముగా సాధారణ సెలవులు (Casual Leave) మరియు ఐచ్చిక సెలవుల (Optional Holiday) పై ఈ దిగువ తెలుపబడిన సూచనలు పాటించవలెను.
   అ) ఫండమెంటల్ రూల్ 67 ప్రకారం సెలవు హక్కు కాదు.
   ఆ) వైద్య కారణం మినహా ముందుగా అనుమతితో మాత్రమే సాధారణ సెలవు వినియోగించుకోవాలి.
   ఐ) ఒక క్యాలెండరు కాలములో 15 రోజులు సాధారణ సెలవులు మరియు 5 రోజులు ఐచ్ఛిక సెలవులు వినియోగించుకొనవచ్చును.
   ఈ) సాధారణ సెలవులు ప్రభుత్వ సెలవులు మరియు ప్రత్యేక సెలవులు తో కలిపి 10 రోజులకు మించకుండా వాడుకొనవచ్చును.
2. పై సూచిక (2) లోని Contractual agreement under NULM guidelines ప్రకారం రాష్ట్ర మిషన్ మేనేజర్ల సాధారణ సెలవులు (Casual Leave) మరియు సంపాదిత సెలవుల (Earned Leave) పై ఈ దిగువ తెలుపబడిన సూచనలు పాటించవలెను.
   అ) ఒక క్యాలెండరు కాలములో 12 రోజులు సాధారణ సెలవులు వినియోగించుకోనవచ్చును. సదరు సెలవులు పూర్తిఅయిన ఒక నెల కాలమునకు ఒక సెలవు చొప్పన మాత్రమే ఖాతాకు జమ అగును.

అ) సంపాదిత సెలవులు ఒక క్యాలెండరు కాలమునకు 18 రోజులు వినియోగించుకోనవచ్చును. సదరు సెలవులు పూర్తిఅయిన ఒక నెలకు ఒకటిన్నర రోజు (1½ day) చొప్పన మాత్రమే ఖాతాకు జమఅగును. మరుసటి సంవత్సరమునకు ఈ సెలవులు బదిలి చేయబడవు మరియు నగదుగా మార్చుకోను అవకాశము లేదు.

3. పై సూచిక (3) లోని G.O.Rt.No.4459, Finance (SMPC) Dept, dated 27.12.2006 ప్రకారం పొరుగు సేవల సిబ్బంది (Outsourcing staff) యొక్క సాధారణ సెలవుల (Casual Leave) పై ఈ దిగువ తెలుపబడిన సూచనలు పాటించవలెను.

అ) ఒక క్యాలెండరు కాలములో 15 రోజులు సాధారణ సెలవులు వినియోగించుకోనవచ్చును. అనగా పూర్తి అయిన ఒక నెలకు 1 ¼ రోజు చొప్పన మాత్రమే ఖాతాకు జమఅగును. లేదా పొరుగు సేవలకు కేటాయించబడిన కాలాన్ని బట్టి ఎన్ని నెలలు పూర్తి అయినచో అన్ని నెలల కాలానికి 1¼ రోజు చొప్పన మాత్రమే ఖాతాకు జమచేయబడును..

4. పై సూచిక (4) లోని G.O.Ms.No.574, GAD (Ser-C) Department, dated 03.07.1971 ప్రకారం ప్రభుత్వ, కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బంది ఎవరైనను 3 దినములు ఆలస్యముగా విధులకు హాజరైన ఒక (1) సాధారణ సెలవు క్రింద పరిగణించబడును.

సం/- పి.చిన్న తాతయ్య
మిషన్ డైరెక్టర్.

అదనపు మిషన్ డైరెక్టర్

19/1/17

ప్రధాన కార్యాలయ సిబ్బంది అందరికి
పధక సంచాలకులు అందరికి.
పధక సంచాలకులు, GVMC, విశాఖపట్నం వారికి.
పధక అధికారి, VMC, విజయవాడ వారికకి.